1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 273 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 11 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 273 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 11 September 2025 PAGES : 8 PRICE : 3/-

# రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?..

## ఇక్కడ ఉన్నది సీబీఎన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)

ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైకాపా చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' సభలో సీఎం ప్రసంగించారు. "వైకాపా ఉనికి కోల్పోతోంది. పార్టీ ఆఫీసులు మూసుకొని.. సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి.. ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు. అసెంబ్లీకి రాని వ్యక్తులు రాజకీయాలకు అర్హులా? అసెంబ్లీకి రాకుండా.. రప్పా రప్పా అంటూ రంకెలేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?.. ఇక్కడ ఉన్నది సీబీఎన్. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన 10 నిమిషాల్లో పోలీసులు వస్తారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో వైకాపా బెండు తీశారు. సీమలో 52 సీట్లకు.. 45 సీట్లు కూటమి ప్రభుత్వమే గెలిచింది. హింసారాజకీయాలు చేస్తే.. చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది. -మిగతా 2లో

## ట్రంప్‌తో కాదు.. వాటితోనే నిద్రలేని రాత్రులు
### కేంద్రమంత్రి పీయూష్ గోయల్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 11)

భారత్ వస్తువులపై 50 శాతం సుంకాలతో ట్రంప్ విరుచుకుపడిన సమయంలోనే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో సంస్కరణలు తీసుకువచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఈ రెండింటికీ ఎటువంటి సంబంధం లేదని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై మాట్లాడిన ఆయన.. ట్రంప్ వరుస సుంకాలతో నిద్రలేకుండా చేస్తున్నారా? అన్న ప్రశ్నకు ఆసక్తికరంగా బదులిచ్చారు. గత కొన్ని నెలలుగా డొనాల్డ్ ట్రంప్ ఊహించని నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో భారత్- అమెరికాలు వాణిజ్య చర్చలపై మల్లగుల్లాలు పడుతున్న సమయంలోనే అమెరికా అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ 'డెడ్ ఎకానమీ' అని చెబుతూనే.. ప్రధాని మోదీ తనకు మంచి మిత్రుడని అన్నారు. ఇలా భిన్న ప్రకటనలు చేస్తుండటం మీకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయా? అని అడిగిన ప్రశ్నకు గోయల్ నవ్వుతూ సమాధానమిచ్చారు. ప్రతిక్షణం భారత ప్రజల సేవలో నిమగ్నం కావాలని ప్రధాని మోదీ ఇచ్చిన ఆదేశాలే తనకు ఎన్నో నిద్రలేని రాత్రులు మిగిల్చాయని పేర్కొన్నారు. -మిగతా 2లో

## అనంతపురం సభ... జగన్ పై చంద్రబాబు సెటైర్లు... కూటమి ఐక్యంగా ఉంటుందన్న పవన్
### అనంతపురంలో సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ
### 15 నెలల్లోనే హామీలు నెరవేర్చామన్న చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)

తాము నిర్వహించింది రాజకీయ సభ కాదని, 15 నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చెప్పడానికే ఈ విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అనంతపురంలో ఏర్పాటు చేసిన 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల హామీలను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. తమ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల జీవితాలను మార్చే ప్రభుత్వమని, సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదని, అదొక బాధ్యత అని అన్నారు.గత ప్రభుత్వం ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలుపెట్టి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, పెట్టుబడులను తరిమేసిందని చంద్రబాబు విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక, పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చేందుకు సూపర్ సిక్స్ -మిగతా 2లో

## ఆటో డ్రైవర్లకు దసరా కానుక అందిస్తాం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)

సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు.. ప్రజల జీవన ప్రమాణం పెరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' పేరిట కూటమి పార్టీల ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. దసరా కానుకగా పండుగ రోజు ఆటో డ్రైవర్లకు ఆటో మిత్ర పేరిట రూ.15వేలు ఆర్థిక సాయం అందించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

"సూపర్ 6 హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం. జవాబుదారీతనం, బాధ్యత కలిగిన ప్రభుత్వం మాది. ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమికి 95శాతానికి పైగా స్ట్రైక్ రేట్ ఇచ్చి చరిత్ర తిరగరాశారు. తెలుగు తమ్ముళ్ల స్పీడు.. జనసేన జోరు.. కమలదళం ఉత్సాహానికి ఎదురుందా? నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది పాలనను గాడిలో పెడుతున్నాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు 5 కోట్ల మంది ఉచితంగా బస్సులో ప్రయాణించారు. ఉచిత బస్సు పథకం జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ఎంతమంది పిల్లలుంటే అంత మందికి రూ.15వేలు ఇచ్చాం. తల్లికి వందనం అమలు చేసి తల్లుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. సూపర్ సిక్స్ పథకాల ద్వారా -మిగతా 2లో

## ఆపరేషన్ సిందూర్‌లో 400 మందికి పైగా శాస్త్రవేత్తలు సేవలు అందించారు
### ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, సెప్టెంబర్ 11)

ఆపరేషన్ సిందూర్ సమయంలో 400 మందికి పైగా శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేసినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. భూ పరిశీలన, సమాచార ఉపగ్రహాలను ఉపయోగించుకుంటూ జాతీయ భద్రతకు అవసరమైన సహకారం అందించినట్లు పేర్కొన్నారు. మంగళవారం దిల్లీలో జరిగిన ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఏఐఎంఏ) 52వ జాతీయ నిర్వహణ సదస్సులో ఆయన ఈ విషయం వెల్లడించారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం -మిగతా 2లో

## 15 నెలల్లోనే చెప్పింది చేశాం.. చేసి చూపిస్తున్నాం
### అనంతపురంలో 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' పేరుతో భారీ బహిరంగ సభ
### అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే హామీలు నెరవేర్చామన్న కూటమి నేతలు
### పెన్షన్‌ను రూ.4 వేలకు, వికలాంగులకు రూ.15 వేలకు పెంచిన వైనం వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)

అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెలల వ్యవధిలోనే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేసి చూపించామని కూటమి ప్రభుత్వ నేతలు స్పష్టం చేశారు. అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' బహిరంగ సభలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొని ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు. చెప్పిన హామీలతో పాటు చెప్పని సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.

**పెన్షన్ పెంచాం: గోరంట్ల మోహన్ సాయి**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సామాజిక పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచిందని, వికలాంగుల పెన్షన్‌ను రూ.6,000 నుంచి రూ.15,000కు పెంచిందని బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు గోరంట్ల మోహన్ సాయి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారంతో అమరావతితో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు.

**ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా: కదిరి ఎమ్మెల్యే**

ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రతి -మిగతా 2లో

## నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా తీసుకొస్తాం: మంత్రి లోకేశ్ భరోసా
### ఆర్టీజీఎస్‌లో అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)

నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్‌లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజల సమాచారాన్ని అధికారులు లోకేశ్‌కు వివరించారు. పలువురు బాధితులతో మంత్రి వీడియోకాల్‌లో మాట్లాడారు. వారు అక్కడి పరిస్థితిని లోకేశ్‌కు వివరించారు.

**కాఠ్‌మాండూ నుంచి విశాఖకు ప్రత్యేక విమానం.. మంత్రి లోకేశ్ ఆదేశం**

ఏపీ భవన్ అధికారి అర్జా శ్రీకాంత్, రాష్ట్రానికి చెందిన సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, ముకేశ్‌కుమార్ మీనా, కోన శశిధర్, అజయ్ జైన్, హిమాన్షు శుక్లా, జయలక్ష్మితో మంత్రి సమీక్షించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం సుమారు 240 మంది తెలుగు వారు నేపాల్‌లో చిక్కుకున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు. గౌశాలలో 90 మంది, పశుపతి నగరంలో 55, బఫాల్‌లో 27, సిమిల్‌కోట్‌లో 12 మంది, ఇతర ప్రాంతాల్లో మరికొంతమంది ఉన్నట్లు వెల్లడించారు. కాఠ్‌మాండూ నుంచి విశాఖకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి వారిని రాష్ట్రానికి -మిగతా 2లో

## ఆర్థిక ఇబ్బందులున్నా.. సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం: పవన్



## జగన్ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు: మంత్రి నారాయణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)

కూటమి ప్రభుత్వంపై జగన్, వైకాపా నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ విమర్శించారు. వారి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. తాము 90 శాతం హామీలు అమలు చేశామన్నారు.



కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. అందుకే ఈరోజు అనంతపురంలో నిర్వహిస్తున్న 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' సభకు 5 లక్షల మంది వస్తారని -మిగతా 2లో

## కేసులకు భయపడే మోదీకి దాసోహం
### దోచుకున్నది దాచుకోవడానికే జగన్ కేంద్రానికి బానిసయ్యారు
### ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ధ్వజం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)



కేసులకు భయపడి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వైకాపా నేత జగన్ ప్రధాని మోదీకి దాసోహమయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. తనను తాను రక్షించుకునేందుకు దత్తపుత్రుడి అవతారమెత్తి తెలుగు జాతికి తీరని ద్రోహం చేశారన్నారు. ఐదేళ్లలో దోచుకున్నది దాచుకోవడానికే జగన్ కేంద్రానికి బానిసయ్యారని మంగళవారం ఓ ప్రకటనలో షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కూటమి పార్టీలకు తోడుగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో భాజపాకు ఓటేసినందుకు వైకాపాకు సిగ్గుండాలి. ప్రతిపక్షంలో ఉంటూ అధికార పక్షానికి మద్దతు ఇవ్వడం ఓ వింత. రాష్ట్రంలో ప్రతిపక్షం, ప్రజల పక్షం అని చెప్పడానికి ఇక వైకాపాకు అర్హత లేదు. ప్రతిపక్షం ముసుగులో జగన్ కూడా భాజపా పక్షమే' అని విమర్శించారు. 'తెలుగు ప్రజల ఆత్మగౌరవం కంటే ప్రధాని మోదీతో స్వప్రయోజనమే తెలుగు పార్టీలకు ముఖ్యమా? పోటీలు పడి మోదీ దగ్గర మోకారిల్లాల్సిన ఖర్మ ఎందుకు పట్టింది? రాష్ట్రానికి భాజపా చేసిన మోసం కనిపించలేదా? 10 ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని నమ్మించి గొంతు కోసిన విధానం గుర్తుకు రాలేదా? రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు, పవన్‌కల్యాణ్, జగన్ సమాధానం చెప్పాలి' అని షర్మిల డిమాండు చేశారు?

# రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?..

వైకాపా అధినేతది ధృతరాష్ట్ర కౌగిలి.. ఆయనను నమ్మితే నాశనమే. అనంతపురం అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేశాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి తీసుకెళ్లాం. ఐదేళ్లలో వైకాపా చేయలేని పనిని.. 100 రోజుల్లో పూర్తి చేశాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ. రాయలసీమలో శాశ్వతంగా కరవు నివారిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం నేను, పవన్ కల్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం. మా సంకల్పానికి నరేంద్రమోదీ అండగా ఉన్నారు" అని చంద్రబాబు తెలిపారు.

**ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుంది..**

"తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు కాలర్ ఎగరేసుకొని తిరిగేలా పాలన అందిస్తున్నాం. ఏపీకి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. మనం పాలకులం కాదు.. సేవకులం. అవినీతి మన దరి చేరనీయకూడదు. మూడు పార్టీల కార్యకర్తల్లో ఐకమత్యం ఉండాలి. రాష్ట్రంలో హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ ఉండాలనేదే నా లక్ష్యం. అందరి క్షేమం కోసం పీ4 తీసుకొచ్చాం. నా చివరి శ్వాస ఉన్నంతవరకూ పేదల కోసమే పనిచేస్తా. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం సూపర్‌హిట్. ఏపీని అన్నింటా సూపర్‌హిట్ చేద్దాం.. దేశంలోనే నంబర్‌వన్ చేద్దాం. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుంది" అని చంద్రబాబు అన్నారు.

## ట్రంప్‌తో కాదు.. వాటితోనే నిద్రలేని రాత్రులు కేంద్రమంత్రి పీయూష్ గోయల్

అంతర్జాతీయ అంశాల గురించి ఎక్కువగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, భారత్ స్వతహాగానే ఓ శక్తి అని పీయూష్ గోయల్ పేర్కొన్నారు. 140 కోట్ల జనాభా దూరమైతే నష్టపోయేది వారేనని.. భారత్‌కు ఎలాంటి నష్టం ఉండదని స్పష్టం చేశారు.

## ఆపరేషన్ సిందూర్‌లో 400 మందికి పైగా శాస్త్రవేత్తలు సేవలు అందించారు ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడి

కచ్చితత్వంతో పనిచేశాయి. అవసరమైన సమాచారాన్ని అందించాయి. 400 మందికి పైగా శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేశారు" అని పేర్కొన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టు గురించి నారాయణన్ మాట్లాడుతూ.. ఆ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 7,700 క్షేత్రస్థాయి పరీక్షలు పూర్తిచేశామని, మరో 2,300 పరీక్షలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు.

## ఆటో డ్రైవర్లకు దసరా కానుక అందిస్తాం

కోట్ల మంది లబ్ధి పొందారు. రైతన్నకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ తెచ్చాం. 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేశాం. దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతి ఇంట్లో వెలుగులు నింపాం కాబట్టే దీపం పథకం సూపర్ హిట్ అయింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశాం" అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక 3 పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలిసభ కావడంతో కార్యకర్తలు భారీగా తరలించ్చారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారు.

మొదటిపేజీ తరువాయి

## అనంతపురం సభ... జగన్ పై చంద్రబాబు సెటైర్లు... కూటమి ఐక్యంగా ఉంటుందన్న పవన్

పథకాలను అమలు చేశామని తెలిపారు. "నాడు పెన్షన్ల పెంపు అసాధ్యమన్నారు, తల్లికి వందనం పథకాన్ని ట్రోల్ చేశారు, ఉచిత బస్సు ప్రయాణం అసాధ్యమని హేళన చేశారు. కానీ, కూటమి ప్రభుత్వం వాటన్నింటినీ సుసాధ్యం చేసి చూపించింది" అని ఆయన గుర్తుచేశారు.కూటమి ప్రభుత్వం అందరి ప్రభుత్వం, అన్ని వర్గాల ప్రభుత్వం, అందరి జీవితాలు మార్చే ప్రభుత్వం అని ముఖ్యమంత్రి అన్నారు. "ప్రధాని మోదీ దసరాకు కానుక ఇస్తున్నారు. జీఎస్టీ సంస్కరణలు తెచ్చారు. ధరలను తగ్గిస్తున్నారు. పన్నులను తగ్గించడం వంటి మంచి నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీని అభినందించాలి. యూనివర్సల్ హెల్త్ స్కీం తెచ్చాం. దీంతో పేదల వైద్య ఖర్చులు తగ్గుతాయి" అని చెప్పారు."మెడికల్ కాలేజీలంటే తెలియని నాయకుడు... నేనేదో పొడిచేశానని మాట్లాడుతున్నాడు" అంటూ జగన్ ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. భూమి ఇచ్చినంత మాత్రాన మెడికల్ కాలేజీ అయిపోదని... రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే అని అన్నారు. ఫౌండేషన్ వేసి, రిబ్బన్ కట్ చేసి, ఏదో చేశానని చెప్పుకుంటున్నారని విమర్శించారు. అసెంబ్లీకి రండి... మెడికల్ కాలేజీలపై చర్చిద్దామని సవాల్ విసిరారు.

ఇదే సమయంలో, నేపాల్‌లో ఆందోళనల కారణంగా చిక్కుకుపోయిన 200 మంది తెలుగువారిని సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చే బాధ్యతను మంత్రి నారా లోకేశ్ కు అప్పగించినట్లు సీఎం వెల్లడించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

**కూటమి ఐక్యంగా పనిచేస్తుంది: పవన్ కల్యాణ్**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, పార్టీలు వేరైనా ప్రజా శ్రేయస్సు కోసం కూటమి ఐక్యంగా పనిచేస్తుందని అన్నారు. రాయలసీమలో కరవును పారదోలి అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా అందిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు లేకుండా గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ, సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం వల్లే రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 12,500 కోట్లు, అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు కేంద్రం కేటాయించిందని గుర్తుచేశారు. రాయలసీమకు 200 టీఎంసీల నీటి హామీని త్వరలోనే అమలు చేస్తామని ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే రైతన్నలకు భరోసా లభించిందని, 'అన్నదాత సుఖీభవ' కింద తొలి విడత సాయం అందించామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకాలతో మహిళలకు అండగా నిలిచారని, చంద్రబాబు నాయకత్వంలో రాయలసీమ 'రతనాల సీమ'గా మారుతోందని ఆమె అన్నారు.

## 15 నెలల్లోనే చెప్పింది చేశాం.. చేసి చూపిస్తున్నాం

కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించాలని నిర్ణయించడం చరిత్రాత్మకమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 3,000కు పైగా చికిత్సలను 2493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా అందిస్తారని, పాత్రికేయులకు కూడా వర్తింపజేశారని తెలిపారు.

**ఏపీకి నలుగురు నాలుగు స్తంభాలు: జేసీ అస్మిత్ రెడ్డి**

రాయదుర్గం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేష్ రాష్ట్రానికి నాలుగు స్తంభాల్లా నిలబడ్డారని అభివర్ణించారు. వారి వల్లే రాష్ట్ర భవిష్యత్తు సురక్షితంగా ఉందని అన్నారు. 15 నెలల్లోనే రాష్ట్రానికి రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, 11 లక్షల ఉద్యోగాల కల్పనకు బాటలు వేశామని, డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను, 6100 పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేశామని వివరించారు.

గత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, 'తల్లికి వందనం', 'దీపం-2', 'ఆడబిడ్డ నిధి' వంటి పథకాలతో వారికి ఆర్థిక భరోసా కల్పిస్తోందని సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలిపారు. అనంతపురం జిల్లా అభివృద్ధికి గండికోట రిజర్వాయర్ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కార్గో ఎయిర్‌పోర్ట్ వంటి వాటికి నిధులు కేటాయించాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

## నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా తీసుకొస్తాం: మంత్రి లోకేశ్ భరోసా

రప్పించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. బాధితులకు తక్షణ సాయం, తరలింపుపై అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ప్రతి 2 గంటలకు బాధితుల క్షేమ సమాచారం తెలుసుకోవాలని స్పష్టం చేశారు. సాధ్యమైనంత త్వరగా ఏపీ వాసులు రాష్ట్రానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విదేశాంగశాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని రాష్ట్ర అధికారులు మంత్రికి వివరించారు.

**బాధితులతో వీడియో కాల్‌లో మాట్లాడిన మంత్రి**

మరోవైపు నేపాల్ లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి వీడియో కాల్‌లో మాట్లాడారు. మహిళలు సూర్యప్రభ, రోజారాణి అక్కడి పరిస్థితులను మంత్రికి వివరించారు. ముక్తినాథ్ దర్శనానికి వెళ్లి చిక్కుకున్నామని సూర్యప్రభ తెలిపారు. హోటల్ గది నుంచి బయటకు రావొద్దని.. ప్రతి 2 గంటలకు ఓసారి అధికారులు సంప్రదింపులు చేస్తారని లోకేశ్ సూచించారు. మంగళగిరికి చెందిన మాచర్ల హేమసుందర్‌రావు, దామర్ల నాగలక్ష్మితో మంత్రి మాట్లాడారు. మంగళవారం తాము ప్రయాణిస్తున్న బస్సుపై ఆందోళనకారులు దాడి చేశారని బాధితులు తెలిపారు. ప్రస్తుతం పశుపతి ఫ్రంట్ హోటల్‌లో తమతో పాటు 40 మంది తెలుగువారు ఉన్నట్లు మంగళగిరి వాసులు లోకేశ్‌కు వివరించారు. కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్టుకు కిలోమీటరు దూరంలో తమ హోటల్ ఉందన్నారు. ఆందోళన చెందవద్దని.. క్షేమంగా రాష్ట్రానికి తీసుకొస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మంగళగిరివాసులతో రాష్ట్ర వైద్య, మౌలిక సదుపాయాల సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు టచ్‌లో ఉంటారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొస్తామని బాధితులకు లోకేశ్ భరోసా ఇచ్చారు.

మంత్రి నారా లోకేశ్ అనంతపురం పర్యటన రద్దు

**ఏపీ భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వం హెల్ప్‌లైన్**

నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసుల కోసం దిల్లీలోని ఏపీ భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వం హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. రాష్ట్రానికి చెందిన వారు ఏదైనా అత్యవసర సహాయం కోసం ష91 9818395787, %జుఆశ్రీప్తుఊఐ% 24/7 హెల్ప్ లైన్ నంబర్లు 0863 2340678, వాట్సప్: ష91 8500027678, ఈ-మెయిల్: %నీలిజచీజిరిదీలిటబిచీదీజీశిరీ.బీళిళీ, రిదీతీళిటబిచీదీజీశిరీ.బీళిళీ% ద్వారా సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. మరోవైపు కాఠ్‌మాండూలోని భారత రాయబార కార్యాలయంలోనూ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు. ష977-980 860 2881 /ష977- 981 032 6134 నంబర్లకు సాధారణ కాల్స్‌తో పాటు వాట్సప్‌లోనూ సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## జగన్ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు: మంత్రి నారాయణ

అంచనా వేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు సమర్థ నాయకుడు కాబట్టే జగన్ చేసిన అప్పుల్ని తీర్చడంతో పాటు సంక్షేమం అందిస్తున్నారని నారాయణ వివరించారు.

# ఆటో వర్కర్స్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఆటోలతో భారీ ర్యాలీ






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)**

సీఐటీయూ ఆఫీసు నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఫ్రీ బస్సు వలన రోడ్డున పడిన ఆటో వర్కర్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిందన్నారు. దానికి మేము వ్యతిరేకం కాదు .కానీ ఈ నేపథ్యంలో ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని, సంవత్సరానికి ప్రతి ఆటో డ్రైవర్ కి వాహన మిత్ర రూ.30,000 ఇవ్వాలన్నారు. ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు లేక నిరుద్యోగులు, అనేక మంది వ్యవసాయం లాభసాటి లేక యువత ప్రైవేట్ ఫైనాన్సర్ల వద్ద అప్పు చేసి ఆటోలు కొనుగోలు చేసి ప్రతినెల ఫైనాన్స్ కిస్తీలు చెల్లిస్తూ పిల్లల్ని చదివించు కుంటూ, కుటుంబం పోషించుకుంటూ రాష్ట్రంలో సుమారు పది లక్షల మంది ఆటో డ్రైవర్లు స్వయం ఉపాధి పొందుతున్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల ఆటో కార్మికులకు కీరాయిలు తగ్గినాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయాలి అన్నారు. .ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన డీజిల్ ,గ్యాస్ పై విధించిన దిగుమతి ఎగుమతి సుంకాలువ్యాట్, ఈ చలనాలు భారంగా మారాయని, 2019లో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 వల్ల అన్ని రకాల ఫీజులు, పెనాల్టీలు, ఇన్సూరెన్స్ ప్రీమియం పెంచారని దీనివలన ఆటో కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. వాహన కొనుగోలు కి బ్యాంకుల ద్వారా నాలుగు లక్షల రూపాయలు సబ్సిడీ తో కూడిన వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలి అన్నారు. పట్టణ, ఒంగోలు నగరం , మండల కేంద్రాలలో ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలి అన్నారు. వాహన ఫిట్నెస్ ఏటీఎస్ (ఆటోమేటిక్ ట్రాక్ స్టేషన్స్ )ప్రైవేటు వారికి ఇవ్వడం రద్దు చేయాలి. వాహన ఫిట్నెస్ ప్రభుత్వమే నిర్వహించాలి. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. జీవో నెంబర్ 21 రద్దు చేయాలి .అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు తగ్గించాలి . కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన న్యాయ సంహిత డ్రైవర్లకు భారీ పెనాల్టీలు జైలు శిక్షలు బి.ఎన్.ఎస్106(1),2 సెక్షన్లు రద్దు చేయాలి అని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నగర గౌరవాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, మహ్మద్ బేగ్, హుసేన్ , ఏ కోటేశ్వరరావు, సీఐటీయూ నగర కన్వీనర్ టీ మహేష్, సీఐటీయు జిల్లా వైస్ ప్రెసిడెంట్ చీకటి శ్రీనివాసరావు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# మన్నం ప్రసాద్ స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

### సియస్ఆర్ ప్రసాద్






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)**

కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నం ప్రసాద్ నయుం హంతకుముటా చేతిలో హత్యకు గురై 20 సంవత్సరాలు సందర్భంగా ఆయన అందించిన స్ఫూర్తితో నేటి పాలకవర్గాలు అవలంబిస్తున్న భారత రాజ్యాంగ, ప్రజాస్వామ్య వ్యవస్థలను కూల్చే కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు సియస్ఆర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో మనం ప్రసాద్ సంస్కరణ సభ దుడ్డు వెంకటరావు, కృష్ణయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సియస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం లేదని, అప్రజాస్వామిక విధానాలు కొనసాగుతున్నాయని, ఎన్నికల విధానమే దానికి నిదర్శనమని, ఎన్నికల ప్రక్రియ నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్ మీదనే అనేక ఆరోపణలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేసుకోవాల్సిన అవసరం ఈసీకి ఉందన్నారు. సభలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో ఫాసిజం కొనసాగుతుందని, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించి జైలులో కుక్కుతున్నారని, రాజ్యాంగంలో కల్పించబడిన ప్రాథమిక హక్కులను కాలరాస్తూ ప్రజాస్వామ్యమే లేదని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పైన ఉందన్నారు. ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. కొండారెడ్డి మాట్లాడుతూ అడవి పై హక్కు ఆదివాసి లేదే అన్నందుకు అడవిని రక్తసిక్తం చేస్తున్నారన్నారు. అందుకే ఈ దేశంలో దళిత, ఆదివాసి, క్రిస్టియన్, మైనారిటీలు ఐక్యం కావాలన్నారు. సంస్మరణ సభలో ప్రజా కళా మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె కోటి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిహెచ్ సాగర్, కేవీఎస్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఆర్టీసీ సిబ్బంది కృషితో స్త్రీ శక్తి పథకం విజయవంతం

## ఎండి ద్వారకా తిరుమలరావు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 10)

రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని పొందుతున్నారని పథకం విజయవంతానికి ఆర్టీసీ సిబ్బంది కృషి చేస్తున్నారని ప్రజా రవాణా శాఖ కమిషనర్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు తెలిపారు. కనిగిరి ఆర్టీసీ డిపోను బుధవారం ఆయన ఆర్‌టిసి నెల్లూరు జోన్ చైర్మన్



సన్నపురెడ్డి సురేష్‌రెడ్డితో కలిసి సందర్శించారు. ముందుగా గ్యారేజ్ ఆవరణలో మొక్కలు నాటారు. డిపోలోని సమస్యలపై ఆరా తీసి సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకంలో ప్రస్తుతం 70 శాతం మంది మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను అందుకునేలా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కనిగిరి డిపో మేనేజర్, సిబ్బంది పని తీరును ప్రశంసించారు. సిబ్బందికి పెన్షను సైతం పెంచామని తెలిపారు. రెవిన్యూను పెంచాలని సిబ్బందికి సూచించారు. రెవిన్యూ పెంచడం ద్వారా డిపో అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని తద్వారా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించవచ్చని అన్నారు. ముఖ్యమంత్రి ఆర్టీసీలో (తరువాయి 4లో...)



# వైసీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి, జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ బత్తుల బ్రహ్మానందరెడ్డిని కలిసిన పిసిపల్లి మండల సీనియర్ వైసీపీ నాయకులు

కష్టపడ్డ కార్యకర్తలను పట్టించుకోని ఇన్‌ఛార్జి దద్దాల 4

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 10)

రెడ్ క్రాస్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ండ్ క్రాస్ సంస్థ వార్షిక సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జరిగింది. బాపట్ల జిల్లాగా ఏర్పడిన నాటి నుంచి జిల్లాలో చేపట్టిన సేవా కార్యక్రమాలపై సంస్థ జిల్లా చైర్మన్ బిఎస్ నారాయణ బట్టు స్పష్టమైన నివేదికలను సమర్పించారు. కమిటీ ఆమోదించిన తదుపరి రెడ్ క్రాస్ సంస్థ ద్వారా విశేష సేవలు అందించిన 18 మంది సభ్యులకు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు, జ్ఞాపకాలను అందించారు. నూతన పాలక మండలి ఎన్నికలు జరగ్గా, 11 మంది పాలకవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. చైర్మన్‌గా బి.ఎస్ నారాయణ బట్టు మరోసారి ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా బి రామ సుబ్బారావు, (తరువాయి 4లో...)



# ఏరియా గ్రామీణ వైద్యులకు వలి సాహెబ్ లేని లోటు తీర్చలేనిది

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, సెప్టెంబర్ 10)

ఏరియా గ్రామీణ వైద్యులకు అండగా ఉంటూ వారి సమస్యలను ముందు ఉండి పరిష్కరించే ఏరియా గ్రామీణ వైద్యుల సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ షేక్ వలి సాహెబ్ మృతి ఏరియా గ్రామీణ వైద్యులకు తీరని లోటని ఆ సంఘం అధ్యక్షుడు పల్లెపోగు జాషువా అన్నారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి బంగ్లాలో వలి సాహెబ్ సంతాప సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ సభ్యులు మాట్లాడుతూ ఏరియా గ్రామీణ సంఘం ఏర్పాటుకు, గ్రామీణ వైద్యుల సంక్షేమం కోసం (తరువాయి 4లో...)

# రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు పంపిణీ

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)

రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు పంపిణీ చేస్తామని, ఎరువుల పంపిణీ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. బుధవారం ముండ్లమూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో యూరియా సరఫరా, పంపిణీ పై రైతులకు అవగాహన కలిగించే ఉద్దేశంతో చేపట్టిన మెగా అవుట్ రీచ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మరియు దాని అనుబంధ రంగాల్లో ప్రతి సంవత్సరం 15 శాతం వృద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్న తరుణంలో రైతులకు మంచి జరగేలా, పెట్టుబడి తగ్గించి, దిగుబడి పెంచేలా రైతులకు మంచి ఆదాయం రావాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్రంలో అన్ని ఆర్.ఎస్.కె ద్వారా రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో యూరియా కొరత ఉందని అపోహతో రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఇంటింటికి తిరిగి రైతులను చైతన్యపరిచే ఔట్రీచ్ కార్యక్రమాన్ని చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించడం జరిగిందన్నారు. 9వ తేదీన జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయిలో ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ రోజు 10 తేదీన మండల స్థాయిలో ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. క్షేత్ర స్థాయిలో ప్రతి రైతుకు సాగు అనుభవాలు ఉన్నప్పటికినీ, మారుతున్న కాలానుగుణంగా 25 శాతం మేర ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించి నానో యూరియా, జీవ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈ ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపడుతున్నట్లు 4



# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం










కోశాధికారిగా టి ప్రసాదరెడ్డి ఎన్నిక కాగా మరో తొమ్మిది మంది సభ్యులుగా ఎన్నికైనట్లు కలెక్టర్ ప్రకటించారు. కృష్ణానది వరద విపత్తు సమయంలో రెడ్ క్రాస్ అందించిన సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ చెప్పారు. నిరాశ్రయులైన 30 వేల మందికి పది రోజులపాటు నిరంతరం భోజన, ఆహార పదార్థాలు, వైద్యం అందించే క్రమంలో రెడ్ క్రాస్ సేవలు మరువలేనివన్నారు. వారందించిన సేవలతో బాపట్ల జిల్లాకు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకునేలా రెడ్ క్రాస్ సంస్థ కృషి చేసిందన్నారు. జిల్లా మారుమూల ప్రాంతాల నుంచి గ్రీవెన్స్ సెల్ కు వచ్చే నిరు పేదలైన అభాగ్యులకు భోజనం వండి ఉచితంగా పంపిణీ చేశారన్నారు. తదుపరి భోజనాలకు అయ్యే ఖర్చులో కలెక్టరేట్ నుంచి కొంత సహకారం అందిస్తున్నామని వివరించారు. ఏడాది నుంచి ఉచిత భోజనం అందిస్తున్న విధానాన్ని స్ఫూర్తిగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలకు అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడం సంతోషదాయకమన్నారు. గర్భిణులకు కిట్లు, రక్తదానం చేయడంలో ముందు ఉంటుందన్నారు. ఇలాంటి నిస్వార్థ సేవలకు రెడ్ క్రాస్ సంస్థ నిలువెత్తు నిదర్శనంగా నిలిచిందన్నారు. నూతన పాలకవర్గం స్ఫూర్తితో పని చేయాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో సహకరిస్తుందన్నారు. రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ నారాయణ బట్టు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. సంస్థ కార్యకలాపాలు జిల్లాలో మరింత బలోపేతం అవడానికి ఎంతో కృషి చేశారని అభినందించారు. సమాజంలో దుర్భరమైన జీవనం సాగిస్తున్న మూడువేల మంది యానాదులకు ఆధార్ కార్డులు ఇచ్చామని, మిగిలిపోయిన వారిని గుర్తించేందుకు సహకరించాలన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో రెడ్ క్రాస్ సంస్థ ప్రపంచంలోని ప్రత్యేక గుర్తింపు పొందిందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మంచి సేవలు అందిస్తున్న సంస్థ ప్రతినిధులను అభినందించారు. రాజకీయ ప్రస్థానం ముగిసిన తర్వాత జీవితకాలం రెడ్ క్రాస్ లో పనిచేస్తానని ప్రకటించారు. సమాజంలోని సమస్యల పరిష్కారానికి వేదికగా రెడ్ క్రాస్ నిలిచిందని రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర కోశాధికారి పి.రామచంద్రారాజు తెలిపారు. నిజాయితీగా పనిచేసే అవకాశం రెడ్ క్రాస్ ద్వారానే సాధ్యమన్నారు. బాపట్ల జిల్లాలో అధ్యక్షుడిగా ఉన్న కలెక్టర్ సహకారంతో సేవలు మరింత విస్తృతమయ్యాయని అభినందించారు. రెడ్ క్రాస్ సంస్థలో పనిచేసే అవకాశం లభించడం జీవితంలో గొప్ప భాగ్యంగా భావిస్తున్నానని సంస్థ చైర్మన్ బి.ఎస్ నారాయణ బట్టు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలు తెలుసుకుని పనిచేసే కలెక్టర్ జిల్లాకు ఉండడం శుభపరిణామం అన్నారు. సంస్థ సిద్ధాంతాలు ముందుకు తీసుకువెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, కమిటీ సభ్యులు ప్రముఖులు, పాల్గొన్నారు.

# రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు పంపిణీ



కలెక్టర్ తెలిపారు. భూ సార పరీక్షల ఆధారంగా వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు మెలుకవలు పాటిస్తూ ఎంత అవసరమో అంత ఎరువులు, పురుగు మందులు వినియోగిస్తూ సాగు చేసినట్లయితే పెట్టుబడులు తగ్గి, దిగుబడులు పెరిగి రైతుకు మంచి ఆదాయం కలుగుతుందని కలెక్టర్ వివరించారు. వ్యవసాయ రంగంలో డ్రోన్లు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, రాబోయే రోజుల్లో మరిన్ని డ్రోన్ల సాంకేతికతను రైతులకు అందుబాటులోకి తెచ్చి వినియోగం పెంచనున్నామని అన్నారు. డ్రోన్ వినియోగం, నానో యూరియా, డి ఏ పి పిచికారి విధానాన్ని, రైతులకు ఎంతమేర ప్రయోజనంగా ఉంటుంది అన్న విషయాలను క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించడం జరుగుచున్నదన్నారు. వ్యవసాయం సులభతరం, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే దిశగా రైతులు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. రైతులు సాంకేతికను అందిపుచ్చుకొని వ్యవసాయం లాభసాటిగా మారాలని సూచించారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి, సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి పెట్టాలన్నారు. దీంతో భూమి సారవంతంగా మారుతుందని , పంటల నాణ్యతతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా మంచిదని కలెక్టర్ వివరించారు. వరి పంట నుండి ఇతర పంటలకు ప్రాధాన్యత ను ఇచ్చి పంటలను వేసుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన సూచనలు, సలహాలను తప్పక పాటించాలని అన్నారు. ఏ పంటకు ఎంత మోతాదు యూరియాను వాడవాల్సివుందో అంతే యూరియాను వాడాలన్నారు. ఎక్కువ యూరియా వాడకం వల్ల పంట, భూసారం తగ్గిపోతుందన్నారు. జిల్లా లో రైతులకు అవసరమైన యూరియా సరఫరాలో ఎటువంటి సమస్య లేదని, రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు పంపిణీ చేస్తామని, ఎరువుల పంపిణీ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్, రైతులకు తెలిపారు. ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ జిల్లాలోని రైతులకు కావలసినంత యూరియా తెప్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. క్షేత్ర స్థాయిలో ఎలాంటి పుకార్లను నమ్మవద్దని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రైతులకు సూచించారు. జిల్లాలో యూరియా పంపిణీ, రైతుల సందేహాల నివృత్తి కోసం కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు యూరియా పంపిణీకి సంబంధించిన సమాచారంతో పాటు వ్యవసాయ సంబంధిత తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 8331057078 ఫోన్ నంబర్ ను సంప్రదించవచ్చునని కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ , దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త జి రమేష్ తదితరులు ప్రసంగిస్తూ వ్యవసాయ సాగులో చేపట్టాల్సిన సస్య రక్షణ మేలుకవలు, సూచనలను వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజక వర్గ ప్రత్యేక అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్సన్, డిపిఓ వెంకటేశ్వర రావు, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి, జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ బత్తుల బ్రహ్మానందరెడ్డిని కలిసిన పిసిపల్లి మండల సీనియర్ వైసీపీ నాయకులు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 10)

కనిగిరి వైసీపీకి ఇంచార్జీగా దద్దాల నారాయణ వచ్చినప్పుడు నుండి కష్టపడ్డ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, తన స్వలాభం కోసం, వర్గాలను ఏర్పాటు చేసి, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను చులకనగా చూస్తున్నాడని జిల్లా అధ్యక్షుడు కి చెప్పి వాపోయారు. ఇది ఇలాగే కొనసాగితే పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుంది అని విన్నవించుకున్నారు. జిల్లా అధ్యక్షులు కలుగజేసుకొని త్వరలో కష్టపడ్డ కార్యకర్తలను, తాను స్వయంగా కలుస్తాను, అండగా ఉంటాను, అని బూచేపల్లి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అత్యాల జఘన్య, మాజీ సొసైటీ బ్యాంక్ చైర్మన్ పోలు జయరామిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎరువ నరసింహాచౌదరి, చెన్నరావు చౌదరి, మాజీ ఎంపీపీ పులి వెంకటేశ్వర్‌రెడ్డి, నరాల కొండారెడ్డి, సర్పంచ్ మచ్చ మాలకొండయ్య, యాదవ్, బొమ్ము అంజిరెడ్డి, మురుగుమ్మి బ్రహ్మారెడ్డి, లింగలుదిన్నే నరసింహారెడ్డి, దేశిరెడ్డి పల్లి బ్రహ్మయ్య, సర్పంచ్ బాలిరెడ్డి, రాములు, నాగిరెడ్డి, లెక్కల సుబ్బారెడ్డి, శ్రీనులు ఉన్నారు.

## ఏరియా గ్రామీణ వైద్యులకు వలి సాహెబ్ లేని లోటు తీర్చలేనిది

ఎనలేని కృషి చేశారని అన్నారు. యూనియన్ లో ఎవరికి ఏ ఇబ్బందులు వచ్చిన వారి సమస్యలను తన సమస్యగా భావించి, ఎంత వారికైనా వెళ్లి సమస్యకు పరిష్కారం చూపుతారని అన్నారు. అటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి మస్తాన్‌రెడ్డి, ట్రెజరర్ ఇస్మాయిల్, ప్రచార కార్యదర్శి సత్యనారాయణ, బట్టపోతుల వెంకటేశ్వర్లు, శాంసన్, బాల కోటి, జి శ్రీనివాసరావు, కోటి, పలువురు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సిబ్బంది కృషితో స్త్రీ శక్తి పథకం విజయవంతం



ప్రమోషన్ లకు ఆమోదం తెలిపినందున త్వరలో ప్రమోషన్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్యారేజ్‌లో సీసీ రోడ్డుకు ఆమోదం తెలిపారు. జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ డిపోలను అభివృద్ధి చేస్తూ ప్రయాణికులకు మంచి సౌకర్యాలు అందించడంలో కూటమి ప్రభుత్వం ముందుందని అన్నారు. కనిగిరి డిపో అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గతంలో కన్నా కనిగిరి డిపో పరిశుభ్రత ప్రయాణికుల సౌకర్యాలు బాగున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పెట్రోల్ బంకును పరిశీలించారు. ఈడి ఆపరేషన్స్ అప్పలరాజు, ఈడి జోన్ నాగేంద్ర ప్రసాద్, డిపిటిఓ సత్యనారాయణ, జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, డిప్యూటీ సిటిఎం రవికాంత్, డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పివి శేషయ్య జన్మదిన వేడుక

## కనిగిరి అభివృద్ధి కమిటీ చైర్మన్ ధూళిపాళ్ల మల్లికార్జునరావు ఆధ్వర్యంలో సీపీఎం నాయకుడు జన్మదిన వేడుక

## శేషయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దళిత ప్రజాసంఘాల నాయకుల

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 10)**

సిపిఎం సీనియర్ నాయకులు పీవీ శేషయ్య 69వ పుట్టినరోజు వేడుకను కనిగిరి అభివృద్ధి కమిటీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వక్తగా పాల్గొన్న కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఎస్ ఎ గఫూర్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ నిర్మాతగా 1980 నుండి శేషన్న సుపరిచితుడని, విద్యార్థి ఉద్యమ కార్యకర్తలను ఆయన తీర్చి దిద్దిన తీరు వలన, నేడు వారు అనేక రంగాలలో రాణించగలిగారని, ఆయన జీవితం ఆదర్శప్రాయం అన్నారు. సభకు అధ్యక్షత వహించిన కనిగిరి అభివృద్ధి కమిటీ వేదిక అధ్యక్షుడు డి మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ నిర్మాణం కత్తి మీద సాము లాంటిదని,నిరంతరం చలనంలో ఉన్న విద్యార్థులను కూడగట్టి, సంఘటితం చేసి, ఉద్యమాలు నిర్వహించడమే కాక,ఆ ఉద్యమాన్ని కాపాడుకునేందుకు ఆయన పడిన తపన, జిల్లాలో ఎస్ఎఫ్ఐ ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు ఆయన చేసిన కృషి చాలా గొప్పది అన్నారు. అధ్యయనం పోరాటం నినాదాన్ని ఆచరణలో రుజువు చేయడం కోసం కార్యకర్తల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించారు అన్నారు. వైయస్సార్సీపీ రాష్ట్ర ఎసి సెల్,దళిత నాయకులు కటికాల వెంకటరత్నం మాట్లాడుతూ కష్టజీవుల పట్ల ఎనలేని గౌరవం నమ్మకం కలిగిన వారు శేషన్న కనుకనే కూలి రేట్ల ఉద్యమం, కుల వివక్ష వ్యతిరేక పోరాటం, భూమి ఇండ్ల స్థలాల పోరాటం జయప్రదంగా నిర్వహించి విజయాలు సాధించారన్నారు. ఇవన్నీ



ప్రజలతో మమేకం కాకుండా సాధ్యం కాదన్నారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు గయాజ్ మాట్లాడుతూ కమ్యూనిస్టుగా తన సొంత ప్రయోజనాల్ని వదులుకొని, ప్రజల ప్రయోజనాలను మిన్నగా భావించి, అహర్నిశలు ప్రజల కోసం తపించి శేషన్న పని చేశారని, నిస్వార్థ జీవితం గడిపారని ఈ క్రమంలో ఆయనపై కొందరు కొన్ని నిందలు మోపారని వాటన్నిటికీ కాలమే సమాధానం చెప్పిందన్నారు. శేషన్న ప్రోత్సాహంతోనే ప్రజానాట్యమండలి, జనవిజ్ఞాన వేదిక రంగాలలో నాయకత్వ స్థానానికి ఏదిగానన్నారు. చివరగా సన్మాన గ్రహీత పివి శేషయ్య మాట్లాడుతూ ప్రధానంగా ఉద్యమం లోకి రావడానికి ఉన్న నేపథ్యాన్ని వివరించారు. నేరేడుపల్లె యల్లమందారెడ్డి స్వగ్రామం అని, ఆ గ్రామంలో1967 లో పేదలకు భూమి పంచాలన్న ఉద్యమాన్ని అప్పటి నాయకులు గుర్తించలేదని, వారు పెత్తందారుల కొమ్ము కాసారన్నారు. నాటి సిపిఐ కంటే సిపిఎం ఉన్నతంగా భావించి పూర్తి కాలం కార్యకర్తగా 1980లో పనిలోకి వచ్చాను అన్నారు. కానీ ఆచరణలో నాటి సిపిఐ , 1994 నాటి సిపిఎం రెండు పెత్తందారుల పక్షము వహించి భూమి సమస్యను పరిష్కరించకుండా, పేదలకు రెండు పార్టీలు ద్రోహం చేశాయన్నారు. పార్టీ చేపట్టిన ఇళ్ల స్థలాలు, కూలి రేట్ల పెంపుదల, కులవివక్షత సమస్య ,భూమి సమస్య క్యాంపెయిన్ లలో పేదలకు వ్యతిరేకంగా నాడు వాదనలు చేసిన వ్యక్తులే, పదేపదే పార్టీ నిర్మాణాన్ని, క్రమశిక్షణ ను ఉల్లంఘించిన శక్తులే, తదుపరి కాలంలో తనపై అవినీతి ఆరోపణలు చేశాయన్నారు. కనిగిరిలో 2005లో నిర్మించిన ఇల్లు మా అన్న నాగేశ్వరరావు ది అన్నారు . 1980 నుండి 2021 వరకు తనకు సొంత ఇల్లు, స్థలము, పొలం లేదన్నారు . ప్రభుత్వ రాయతీలు ఏ రూపంలో ఉన్న పార్టీ నాయకులు పొందరాదన్న నిబంధనను అమలు చేశానన్నారు.. వ్యక్తుల కంటే పార్టీ గొప్పదని భావించి పార్టీ క్రమశిక్షణ చర్యను ఆమోదించి అమలు చేశానన్నారు. కానీ నేడు పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయన్నారు. విలువలు పద్ధతులు ప్రమాణాలు లోపించాయన్నారు అంతర్గత సమావేశాల్లో కూడా ప్రశ్నించడం సహించలేని స్థితికి చేరారన్నారు పార్టీ ప్రజలకు దూరంగా జరిగిపోతున్న వాస్తవ స్థితిని చూడ నిరాకరిస్తున్న ధోరణి కనబడుతుందన్నారు. ఏదేమైనా లెఫ్ట్ గా తన ప్రయాణం కొనసాగుతుందని, ప్రజా సమస్యలపై, ప్రజల వెంట తుదకంట ప్రయాణం చేస్తానని, ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు, హాజరైన మిత్రులు శ్రేయోభిలాషులకు శేషయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గోన దానయ్య, శామ్యూల్, రవి, విజయరామరాజు, శ్రీను ఆర్టిసి, దళిత హక్కుల పోరాటం సమితి జిల్లా కార్యదర్శి పి మోహన్, ఐవి నారాయణ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# నీలం నాగేంద్రరావు రాష్ట్ర దళిత ఆపద్బంధు

## దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్

## నాగేంద్రను సన్మానించిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)**

దళిత నాయకుడు నీలం నాగేంద్రరావు దళిత ఆపద్బంధు అని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ అన్నారు. బుధవారం గుంటూరు పట్టణంలోని సిపిఎం కార్యాలయం జాషువా విజ్ఞాన కేంద్రంలో పల్లె వీరుడు కొమ్మెర్ల అనిల్ కుమార్ సంస్మరణ సభ జరిగింది. 40 సంవత్సరాల క్రితం చుండూరు దీక్షా శిబిరం వద్ద పోలీసులు కాల్చి చంపిన అనిల్ కుమార్ స్మృత్యర్థం దళితుల కోసం జీవితాలను అంకితం చేసిన ప్రముఖులను సన్మానించారు. ఈ క్రమంలో భాగంగా నీలం నాగేంద్ర రావును కొరివి వినయ్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ, కారంచేడు ఉద్యమం నుండి నేటి వరకు తన జీవితాన్ని దళితుల హక్కులు సంక్షేమం ఆత్మగౌరవం కోసం అప్పచెప్పాడన్నారు. నీలం నాగేంద్ర 40 ఏళ్ళ సామాజిక ఉద్యమ జీవితంలో, సుమారు 200 మంది ఎస్సీ ఎస్టీలకు అట్రాసిటీ చట్టం కింద ఉద్యోగం వచ్చేలా చేశారన్నారు. దేశంలో ఇది ఒక అరుదైన రికార్డు అని వినయ్ కుమార్ చెప్పారు. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంప్లాయిమెంట్, రిలీఫ్ ఇవ్వటం లేదన్నారు. రాష్ట్రం మొత్తానికి 28 కోట్ల రూపాయలు రిలీఫ్ మంజూరు అయితే, నాగేంద్ర ఉన్న ప్రకాశం జిల్లాకు 6 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించడం నాగేంద్ర సాధించిన సామాజిక విజయం అన్నారు. పోలీసు లాకప్పులో మరణించిన దళితుల, అగ్రకులాల చేతుల్లో హత్యకు గురైన దళితుల, వేధింపులకు బలవన్మరణం పొందిన దళితుల, దొంగల చేతిలో హత్యకు గురైన దళితులకు, బూడిద కూడా చిక్కకుండా తగలబడిపోయిన దళితుల కుటుంబ సభ్యులకు నాగేంద్రం ఎంప్లాయిమెంట్ రిలీఫ్ వచ్చేలా చేయడం అంటే మనువాద సమాజం మీద ఒక చిన్న సైజు యుద్ధం చేసి గెలవటమే అన్నారు. పోలీసులు హత్యకు గురైన ఎస్సీ ఎస్టీలకు రిలీఫ్ రాకుండా కేసులను నీరుగార్చిన సందర్భాలలో సైతం నాగేంద్ర ఆ కుటుంబాలకు అండగా నిలబడి చేసిన పోరాటాలు చిరస్మరణీయమన్నారు. దళిత ఉద్యమంలో, మావోయిస్టు పార్టీలో పనిచేసి ఆర్థికంగా చితికిపోయిన దళితులకు నాగేంద్ర అండగా నిలిచాడన్నారు. ప్రకాశం జిల్లాలో కష్టం వచ్చిన దళితుడికి ముందుగా గుర్తొచ్చేది నీలం నాగేంద్ర అన్నారు. అనంతరం తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నీలం నాగేంద్రరావు సన్మానించారు. పల్లె వీరుడు అనిల్ కుమార్ ప్రశంసా పత్రం అవార్డు ఇచ్చినందుకు నాగేంద్ర కార్యక్రమానిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జే విద్యాసాగర్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్రా మాల్యాద్రి, బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొటికలపూడి జయరాం, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీర జవాన్ అబ్దుల్ హమీద్‌కు ఘన నివాళులర్పించిన పటాన్ రాజేష్





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 10)**

భారతదేశ సైనికుడు అమరవీర జవాన్ అబ్దుల్ హమీద్ 60వ వర్ధంతి సందర్భంగా బుధవారం బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు గుంటూరు డివిజన్ రైల్వే బోర్డు మెంబర్ పటాన్ రాజేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పటాన్ రాజేష్ మాట్లాడుతూ.. వీర జవాన్ అబ్దుల్ హమీద్ అత్యున్నత పురస్కారం పరమవీర చక్ర అందుకున్నారు. 1965లో నెహ్రూ గారి మరణం తర్వాత భారతదేశంలో ఉన్న అనిస్థితిని గమనించి పంజాబ్ లోని టాంకరన్ సమీపంలో చేరుకు తోటలో దాగుకొని అకస్మాత్తుగా పాకిస్తాన్ సైన్యంపై దాడి చేసి పాకిస్తాన్ సైన్యం యొక్క 8 యుద్ధ ట్యాంకర్లను ధ్వంసం చేసి పాకిస్తాన్ సైనికులను భారతదేశంలోనికి ప్రవేశించనీయకుండా అతను ఒక్కడే పోరాటం చేసారు. అలాగే భారతదేశం కోసం ఎంతోమంది సైనికులు తమ పోరాటాన్ని దేశం కోసం ప్రాణాలు అర్పించారని కొనియాడారు. అబ్దుల్ హమీద్ యొక్క ప్రాణ త్యాగం దేశభక్తి మరువలేనిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో గుంటూరు డివిజన్ రైల్వే బోర్డు మెంబర్ పటాన్ రాజేష్, దేవరకొండ రాము, నర్రా కొండలు, జి కొండలు, కె కొండలు, గేరా చార్లెస్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రైతులకు సమావేశం

**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 10)**

మండలంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయము నందు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అలాగే ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో గల రైతులకు సమావేశం నిర్వహించడం




జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం నత్రజని ,ఎరువులు వాడకము, అందుబాటులో విక్రయం నిల్వల గురించి అలాగే నల్ల బర్లి పొగాకు ను రబీ సీజన్ 2025 యందు సాగు నిషేధముపై అవగాహన కల్పించేందుకు సదస్సు నిర్వహించారు. సదరు సదస్సులో మండల తాసిల్దారు షేక్ నాగూర్ మీరా , ఎంపీడీవో ఎం రంగ సుబ్బారాయుడు, మండల వ్యవసాయ అధికారి వి రవికుమార్, ఏఈవో ఎం గోపికృష్ణ అలాగే గ్రోమోర్ కంపెనీ నిర్వాహకులు కనిగిరి సురేష్ పాల్గొని క్రింది విధముగా రైతులకు పై కార్యక్రమ విషయాలపై అవగాహన కల్పించారు. యూరియా వాడకము రైతులు పంటల పై సూచించిన మోతాదు మాత్రమే వాడాలన్నారు. ప్రైవేటు దుకాణాల దగ్గరికి వెళ్లి వారు చెప్పే మాటలు విని మోసపోవద్దని. మనకు ప్రభుత్వం ద్వారా సచివాలయ పరిధిలో స్థానిక రైతు సేవా కేంద్రాల యందు యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని వాడుకోవాలని సూచించారు. దీనిపై అనవసర అపోహ వద్దని రైతులు నమ్మవద్దని మోసపోవద్దని అందరూ తమ ప్రసంగాలలో తెలిపారు. అలాగే నల్ల బర్లీ పొగాకును రైతులు తమ పొలాల యందు సాగు చేయవద్దని ఈ రబీ సీజన్లో పూర్తిగా నిషిద్ధమని వివరించారు. గ్రోమోరు నిర్వాహకులు నానో యురియాని, డిఏపీని పంటలపై వాడుట కొనసాగించిన ఎడల డబ్బులు ఆదా అవుతాయని పంటలకు కావలసిన పోషకాలు నేరుగా అందుతాయని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, మురహరి నర్సయ్య, తాటిరెడ్డి వీరనారాయణ రెడ్డి, శేషయ్య, ఆవులయ్య, ఇతర రైతులు పాల్గొన్నారు.

# భారత పర్యటనకు వస్తున్న ఇజ్రాయిల్ మంత్రిని నిరసించండి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)**

పాలస్తీనా, గాజా దేశాలను ధ్వంసం చేస్తూ, అక్కడ ప్రాణ,ఆస్తి నష్టాలను కలిగిస్తూ, దాదాపు 20,000 మంది చిన్నారుల మరణానికి కారణం అయిన యుద్ధోన్మాది, సామ్రాజ్య వాద నియంత, ఇజ్రాయల్ మంత్రి భారత్ లో ద్వయిపాక్షిక ఒప్పందాల కోసం భారత్ రావటాన్ని నిరసించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిఎస్ సాగర్ పిలుపునిచ్చారు. బుధవారం ఒంగోలులోని కలెక్టర్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఇజ్రాయిల్ మంత్రి గో బ్యాక్ నినాదాలు ఇచ్చి, నిరసన చేపట్టారు. అనంతరం సాగర్ మాట్లాడుతూ పాలస్తీనా గాజా లాంటి దేశాల్లో యుద్ధాన్ని రగిలిస్తూ, ప్రజల రక్త మీమాంసాల మీద నడిచే యుద్ధ పిశాచి అయిన ఇజ్రాయిల్ దేశ మంత్రి, ప్రజాస్వామ్య దేశమైన భారత్ లోకి అడుగుపెట్టడం, ఇక్కడ ద్వయ్ పాక్షిక సంబంధాలు ఏర్పాటు చేసుకోవడం నీతిమాలిన చర్య అన్నారు. భారత ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఆలోచించి ఇజ్రాయిల్ దేశాన్ని తిరస్కరించి, పాలస్తేనా, గాజా దేశ ప్రజలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి పద్మ, పిడియస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు జాలన్న, రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతరావు, దళిత నేత సంపత్ కుమార్, మహిళా సంఘం నాయకురాలు సిహెచ్ పద్మ,అమ్మాజీ, పీడీఎస్‌యు నాయకులు శాంసన్, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రూరల్ ఎస్ఐ అనిల్ కుమార్ దంపతులు



**(షణ్ముఖ వెలుగు, చిలకలూరిపేట, సెప్టెంబర్ 10)**

నాదెండ్ల మండలం, గణపవరం గ్రామంలో అయ్యప్ప స్వామి వారి అన్నదాన కార్యక్రమం, ప్రత్యేక పూజలు బుధవారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ అనిల్ కుమార్, ఆయన సతీమణి అనంతలక్ష్మి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత అన్నదాన కార్యక్రమంలో ఎస్ఐ దంపతులు భక్తులకు స్వయంగా వడ్డించి భోజనం చేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సమాజంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన అధికారులు





**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 10)**

హనుమంతునిపాడు గవర్నమెంట్ హాస్పిటల్‌ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి రంగ సుబ్బరాయుడు, మండల రెవెన్యూ అధికారి షేక్ నాగూర్ మీరా, కలెక్టర్ మేడమ్ ఆదేశాల మేరకు జాయింట్‌గా తనిఖీ చేసారు. ఇందులో రోగులను విచారించటం, మందుల సౌకర్యం గురించి రోగులతో మాట్లాడటం జరిగింది. రోగులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలన మందులు స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు.

## ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్‌ను ప్రారంభించిన డిపో మేనేజర్ శంకర్రావు, హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్






(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 10)
దర్శి లోని దర్శి – పొదిలి మార్గంలో ఉన్న కొత్తరెడ్డిపాలెం, లక్ష్మీ నగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్‌ను బుధవారం పొదిలి డిపో మేనేజర్ వి శంకర్రావు, హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్‌లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు ఈ స్టాఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆదిరెడ్డి, సుధాకర్‌రావు, సాంబయ్య, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు ప్రథమస్థానం వచ్చేలా సహకరించాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)
కేంద్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రాలలో పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉందో తెలియచేయడానికి ప్రతి సంవత్సరం దేశంలో ఉన్న రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు అందిస్తున్న సేవలు మీద సర్వే నిర్వహిస్తున్నారు. ఆ సర్వేలలో మన రాష్ట్రం గత నాలుగు సంవత్సరాలుగా ప్రథమ స్థానంలో ఉంది. సులభతర వాణిజ్య విధానంలో భాగంగా 2024 సంవత్సరానికి గాను త్వరలో జరగబోయే సర్వేలో దేశంలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో రావడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలను 2024 సంవత్సరంలో జిల్లాల్లో 16 శాఖలకు చెందిన 2374 మందికి ఇప్పటికే ఆయా శాఖలు వారు అవగాహన కల్పించారు. 10-09-2025 పీజీఆర్ఎస్ హాల్లో బి.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో 2024 లో ఈవోడీబీ పోర్టల్ ద్వారా అనుమతులు తీసుకున్న వారికి 16 శాఖలుకు చెందిన నోడల్ అధికారులుతో పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించి, ఈవోడీబీ 2024 ర్యాంకింగ్ లో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనకు ప్రథమ స్థానం వచ్చేలా సహకరించాలని కోరారు.

## జిల్లా స్థాయిలో కిల్కారి ప్రోగ్రాం అమలు తీరు పరిశీలన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)
కిల్కారి అరమ్మాన్ ఎంఈటీం ఢిల్లీ నుంచి డీఎంహెచ్‌వో ఆఫీస్, ఒంగోలు, ప్రకాశం జిల్లాని విజిట్ చేసారు. డిస్ట్రిక్ట్ టీంతో ఇంటరాక్ట్ అయ్యారు. ఇంట్రాక్ట్ అయ్యి కిల్కారి ప్రోగ్రాం ఏ విధంగా జిల్లా లో ఉన్న గర్భిణీలు, బాలింతలకు ఉపయోగపడుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిస్టిక్ టీం ఏ విధంగా కిల్కారి ప్రోగ్రాం ని మెరుగుపరచడానికి ఏఏ కార్యక్రమాలు చేస్తున్నారు, అడిగి తెలుసుకోవడం జరిగింది. డీసీఎం రాజేశ్వరి వివరంగా ఏ విధంగా కిల్కారి ప్రోగ్రాం ని ఇంప్లిమెంట్ చేస్తున్నారో, ఎలా చేస్తున్నారు అవన్నీ కూడా చక్కగా వివరించడం జరిగింది. కిల్కారి కాల్స్ గర్భిణీ నాలుగో నెల నుంచి పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు కిల్కారి కాల్స్ రావడం జరిగింది వచ్చి వాళ్ళు ఏ వారంలో ఎలాంటి జాగ్రత్తులు తీసుకోవాలో అవని వాయిస్ కాల్స్ ద్వారా అయిందిస్తారు. 911600103660 అనే నెంబర్ నుంచి కిల్కారి కాల్ వస్తుంది , గర్భిణీలు, బాలింతలు వాళ్ళ మొబైల్ లో ఈ నెంబర్ సేవ్ చేసుకుంటే వచ్చినపుడు ఎత్తి వినగాలుగుతారు. మరల తిరిగే వినాలి అంటే 14423 నెంబర్ కి చేసి వినవచ్చు. మాత శిశు మరణాలు తగించటానికి కేంద్రం ప్రభుత్వం కిల్కారి కాల్ ప్రవేశ పెట్టటం జరిగింది. తరువాత ఫీల్డ్ విజిట్ చేసి డైరెక్ట్‌గా గర్భిణీలు, బాలింతలు ను కలసి కిల్కారి కాల్స్ వాళ్ళకు ఏ విధంగా ఉపయోగ పడుతున్నాయివో అడిగి తెలుసు కున్నారు. కిల్కారి సెంట్రల్ టీంలో అమిత్, కిరణ్, బుషన్, కిల్కారి రాజు, డిస్ట్రిక్ట్ నుంచి కిల్కారీ పీవో రాజేశ్వరి ఉన్నారు.

# యూరియా పై రైతులు ఆందోళన చెందవద్దు

### మండల ప్రత్యేక అధికారి అర్జున్ నాయక్







(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 10)
మండలంలోని రైతులకు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు యూరియా వాడకంపై ఔట్రిచ్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అర్జున్ నాయక్ మాట్లాడుతూ యూరియా గురించి రైతుల ఆందోళన చెందవద్దని, అదే విధంగా కృత్రిమ కొరత ఎక్కడా కూడా కల్పించవద్దన్నారు. అదే విధంగా యూరియా వాడకాన్ని గాని రైతులు తగ్గించాలని దానివల్ల ఆరోగ్యం గాని కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. అదే విధంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్నటువంటి యూరియా ను వాడుకోవాలని అదేవిధంగా బ్లాక్ బెర్రీ పొగాకును కూడా ప్రభుత్వం నిషేధించడం జరిగిందన్నారు. రైతు సోదరులు బ్లాక్బెర్రీ పొగాకును సాగు చేయవద్దని కూడా ఆయన తెలిపారు. అదేవిధంగా పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా మాట్లాడుతూ ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి వారు ఆదేశాల మేరకు యూరియా మీద ఎలాంటి అపోహలు వద్దని కావాల్సినంత యూరియా అందుబాటులో ఉంచామని కాబట్టి అన్ని గ్రామాల రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్నటువంటి యూరియాను రైతులందరూ వినియోగించుకోవాలని కృతిమంగా కొరతగాని సృష్టించినట్లయితే వాళ్ల మీద అధికారం చర్యలు తీసుకోవడం కానీ జరుగుతుందని వారు రైతులకు తెలిపారు.




మండల తహసీల్దార్ ఎం వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ యూరియా వాడకంపై ఔట్రిచ్ కార్యక్రమాన్ని మండల స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో రైతు సోదరులందరూ అవసరం మేరకే యూరియాను వినియోగించాలన్నారు. అదే విధంగా కృత్రిమంగా నిల్వ చేసి వాడుకోవడం అంత అవసరం కూడా లేదని అవసరం మేరకే రైతులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాదాలవారిపాలెం చైర్మన్ ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్ కొండలు, మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

# కుంచేపల్లి, దాసళ్లపల్లిలో పొలం పిలుస్తుంది

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 10)
మండలంలోని కుంచేపల్లి, దాసళ్ళపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఖరీఫ్ 2025లో సాగు చేస్తున్న ప్రతి పంటను ఈ పంట నమోదు ప్రక్రియలోకి తీసుకొని రావాలి వ్యవసాయ, ఉద్యాన ,పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు సోషల్ ఫారెస్ట్ అయిన ఈ పంట నమోదు తప్పనిసరి అని ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు రాయితీలకు ఈ పంట నమోదు ప్రామాణికమని దీని వలన రైతులకు ఉప యోగాలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. కంది పంటలో కలుపు విషయంలో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. మరియు మరొక మచ్చల పురుగు గురించి తెలియజేశారు. మరుక మచ్చల పురుగు గురించి తెలియజేశారు ఈ పురుగు లార్వా ఆకు పూత , కాయలను గుచ్చంగా మార్చి లోపల గూడు చేసి పెరుగుతాయి లార్వా పువ్వు పిందె కాయల్లోనికి వెళ్లి వాటిని డొల్ల చేస్తుంది. కాయలను తొలిచి రంధ్రం వద్ద దీని రొట్టెలు ఉండును ఈ పురుగు ఎక్కువ కాలం గూడులో ఉండటం లేక కాయ లోపల పెరగడం వల్ల అదుపు చేయడం కష్టం అవును దీని నివారణకు లింగాకర్షణ బుట్టలు ఎకరానికి 10 చొప్పున పంట కంటే ఒక అడుగు ఎత్తులో అమర్చడం వల్ల మగ రెక్కల పురుగు ఆకర్షించడం ద్వారా పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చును పురుగులు తిని పక్షులు వాడటానికి వీలుగా టీ ఆకారపు పగల కర్రలు పెట్టడం వల్ల వీటిపై పక్షులు కూర్చొని పొలంలోని పురుగులను తింటాయి పైరు పైరు కళ్ళ దశకు రాకముందే నుండి జాగ్రత్త చర్యలు చేపట్టాలి పంట వేసిన 30 రోజుల నుండి ప్రతి 10 రోజులు ఒకసారి ఐదు శాతం వేప గింజల కషాయం లేదా వేప నూనె ఐదు మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీరామ్ ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.








# సైకో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన తప్పుడు వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి

### టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)
మద్యం కుంభకోణం కేసుతో జగన్ మతి కోల్పోయాడని, సైకో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన తప్పుడు వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు డిమాండ్ చేసారు. తండ్రి వయసున్న చంద్రబాబు మీద పదే పదే చావాలి, కాల్చి చంపాలి, బావిలో దూకి చావాలి, వయస్సు అయిపోయింది, రేపో మాపో పోతాడు లాంటి సిగ్గులేని వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. రాజకీయం కోసం బాబాయిని చంపి, ఆస్తుల కోసం తల్లిని, చెల్లిని కోర్టులకు లాగిన నీచ రాజకీయ నాయకుడు దేశంలోనే జగన్ ఒక్కడేనన్నారు. జగన్ లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో, ప్రజాస్వామ్యంలో స్థానం లేదన్నారు. అధికారం నుండి ప్రజలు మట్టుబెట్టినా బుద్ధి రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ అభివృద్ధి లకు ఓర్వలేక ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడన్నారు. జగన్ మొసలి కన్నీరు నమ్మే స్థితిలో రైతులు లేరన్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలలో దేశంలోనే 2వ స్థానంలో ఆంధ్రాను తీసుకెళ్లిన రైతు ద్రోహి జగన్ అన్నారు. జగన్ ప్రభుత్వ హయాం కంటే లక్ష టన్నుల ఎక్కువ యూరియా కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. 2022లో కృత్రిమ ఎరువుల కొరత సృష్టించి నల్ల మార్కెట్ నడిపి రైతు భరోసా కేంద్రాలను దోపిడి కేంద్రాలుగా చేసిన దోపిడి దొంగ జగన్ అన్నారు. నకిలీ విత్తనాలు,సొసైటీల కుంభకోణాలు, రైతు ఇన్సూరెన్స్ ఎగవేత, పంట నష్టం ఎగవేత, ధాన్యం డబ్బులు ఎగవేత ఒక్కటి కాదు అన్ని రకాలుగా రైతుని వ్యవసాయ రంగాన్ని నాశనం చేసిన జగన్ రైతుల మీద కపట ప్రేమ చూపటం హాస్యాస్పదమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బడుగు, బలహీన వర్గాల నేత కింజరాపు అచ్చెన్నాయుడు మీద జగన్ చేసిన అనుచిత వ్యాఖలకు క్షమాపణ చెప్పాలన్నారు. సిగ్గు లేని రాజకీయాలు, ఫ్యాక్షన్ పనులు, ఫ్యాక్షన్ మనస్థత్వం వదలాలన్నారు. జగన్ అహంకారపు వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పీడీసీసీబీలో ముమ్మర తనిఖీలు

## గత ప్రభుత్వ హయం కాలంలో అవకతవకలపై ఎంక్వయిరీ

## ఎంక్వయిరీ అధికారిగా హాజరైన గుంటూరు ఆడిట్ శాఖ అధికారి గౌరీ శంకర్









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)**
గత ప్రభుత్వ హయం కాలంలో పిడిసిసి బ్యాంకులో చోటు చేసుకున్న అవకతవకల పై బుధవారం అధికారులు ఎంక్వయిరీ ప్రారంభించారు. పీడీసీసీ బ్యాంకు పై వస్తున్న పలు ఆరోపణలను ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎంక్వయిరీ చేయాలంటూ గుంటూరు ఆడిట్ శాఖ అధికారి గౌరీ శంకర్ ను నియమించింది. దీంతో గౌరీ శంకర్ బుధవారం పిడిసిసి బ్యాంకు ను సందర్శించారు. బ్యాంకులోని రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్యాంకు పై గతంలో వచ్చిన ఆరోపణలను లోతుగా పరిశీలించి, నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఎంక్వయిరీ మరి కొద్ది రోజులు పాటు జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# అక్షర ఆంధ్ర పైన శిక్షణ కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 10)**
పట్టణంలోని వెలుగు ఆఫీస్ నందు బుధవారం ఉల్లాస్ (అక్షర ఆంధ్ర) పైన వివోఏలకు, వాలంటరీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపిడి లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ మహిళల్లో ఎవరైతే చదువు లేని వారూ ఉన్నారో వారందరికీ రాత్రిపూట స్కూల్ పెట్టి చదువు చెప్పించాలని తెలిపారు. ఎంపీడీవో శోభన్ బాబు మాట్లాడుతూ ప్రతి గ్రామం నందు పదిమంది కలిపి ఒక వాలంటీర్ టీచర్ని ఏర్పాటు చేసి ఆ పదిమందికి స్కూల్ నడిపించాలని, రాత్రి ఒక గంట స్కూలు పెట్టి వారి నా అక్షరాలుగా చేయాలని పిలుపివ్వడం జరిగింది. అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ వెంకట్‌రెడ్డి ఈ కార్యక్రమం మొత్తం ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుంచి మానిటరింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏజీఎం శ్రీనిధి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీనిధిలో కొత్తగా లోన్లు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. ఏపీఎం కె గోపాల కృష్ణ, ఎల్సీ నాగభూషణం, శ్రీనిధి మేనేజర్ సులోచన, సీసీలు, మండల సమైక్య అధ్యక్షురాలు మెహరున్నిసా, ఓబి మెంబర్స్ పాల్గొన్నారు. అనంతరం అక్షరాంధ్ర పుస్తకాలను పంపిణీ చేశారు.





# కందుకూరు నియోజకవర్గాన్ని వెంటనే ఒంగోలు జిల్లాలో కలపాలి

## 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 10)**
కందుకూరు నియోజకవర్గాన్ని వెంటనే ఒంగోలు జిల్లాలో కలపాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కొత్త జిల్లాల ఏర్పాటు చేయడంలో కందుకూరు నియోజకవర్గం నెల్లూరు జిల్లాలో కలిపి నియోజకవర్గ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒంగోలు జిల్లాలో కలుపుతానని, గత ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రకటించి ఉన్నందున అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతున్నా నేటికీ ఆ ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఇదిగో చేస్తాం, అదిగో చేస్తామంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. అలాంటి ప్రకటన మానుకొని వెంటనే కందుకూరు నియోజకవర్గాన్ని ఒంగోలు జిల్లాలో కలపాలని మిరియం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కందుకూరు నియోజకవర్గ ప్రజల ఆధార్ కార్డులు కూడా ఇప్పటి వరకు ప్రకాశం జిల్లాలోనే ఉన్నాయి కనుక వెంటనే కందుకూరు నియోజకవర్గాన్ని ఒంగోలులో కలిపి ప్రజల ఆకాంక్షను గౌరవించవలసిందిగా శ్రీనివాసులు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేని నియోజకవర్గాల మార్పు విషయంలో ప్రభుత్వం ఎందుకు కాలయాపన చేస్తుందని సూటిగా ప్రశ్నించారు.

# చోరీ కేసులో నిందితుడికి రెండున్నర ఏళ్ళు జైలు శిక్ష

## రూ.5 వేలు జరిమానా విధించిన గౌరవ 3ఏఎంఎం కోర్టు

## సిబ్బందిని అభినందించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)**
చోరీ కేసులో నిందితునికి బుధవారం ఒంగోలులోని గౌరవ 3 ఏఎంఎం జడ్జి వి నవ్యశ్రీ రెండున్నర సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించారు. ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 3.08.2024 ఒంగోలు పట్టణం, అంకమ్మ పాలెంలో నివసిస్తున్న పటాపంజల సుగుణమ్మ ఇంటికి నిందితుడు ఇల్లు అద్దెకు కావాలని వెళ్లి ముందు రోజు ఇంటి పరిసరాలను పరిశీలించాడు. మరుసటి రోజు వచ్చి ఇంటికి అడ్వాన్స్ ఇస్తానని చెప్పి వెళ్ళాడు. 4.08.2024 మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో నిందితుడు ఫిర్యాదికి ఫోన్ చేసి అడ్వాన్స్ ఇవ్వడానికి ఇంటికి వస్తున్నానని చెప్పి, ఫిర్యాది ఇంటికి వెళ్లి ఫిర్యాదు ఇంటిలో ఉండగా, నిందితుడు తనతో పాటు తెచ్చుకున్న పదునైన ఆయుధంతో ఫిర్యాదు తలవెనుక కొట్టగా ఆమె స్పృహ తప్పి కింద పడిపోయింది. ఆమె మెడలో ఉన్న సుమారు 6 1/2 సవర్ల బంగారు చైన్ లాక్కుని వెళ్లిపోయాడు. అనంతరం కొంత సేపటికి ఫిర్యాదికి స్పృహ వచ్చి హాస్పటల్ కి వెళ్లి మరుసటి రోజు 5.08.2024న ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషనుకు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. తాళ్లూరు మండలం, శివరాంపురం గ్రామానికి చెందిన రావిపాటి జగదీష్‌ను అరెస్ట్ చేసి కోర్ట్‌లో అభియోగ పత్రాలను దాఖలు చేయడం జరిగింది. అనంతరం పోలీసులు సమయానుసారం సాక్షులను కోర్ట్ నందు హాజరు పరుచగా సీనియర్ ఏపీపీ సెకండ్ ఏఎంఎం కోర్ట్ కె.కళావతి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రత్యేక మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్షాదారాలతో నిందితుడుపై పలు సెక్షన్ ల క్రింద నేర నిరూపణ కావడంతో బుధవారం ఒంగోలులోని గౌరవ 3ఏఎంఎం జడ్జి వి నవ్యశ్రీ నిందితునికి రెండున్నర సంవత్సరాల జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించారు. పై కేసులో ముద్దాయికి శిక్ష పడటంలో కృషిచేసిన ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, సీనియర్ ఏపీపీ సెకండ్ ఏఎంఎం కోర్ట్ కె.కళావతి, కోర్టు హెడ్ కానిస్టేబుల్ డి ప్రసాద్‌రావులను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అభినందించారు.

# కనిగిరి ఏపీఎస్ఆర్టీసీ డిపో అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 10)**
కనిగిరి ఏపీఎస్ఆర్టీసీ డిపో అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి ఆర్టీసీ డిపో పరిశీలనకు విచ్చేసిన ప్రజా రవాణా శాఖ కమిషనర్, మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారక తిరుమలరావు, నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డిని కనిగిరి ఆర్టీసీ డిపోలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించారు. కనిగిరి ఆర్టీసీ డిపో చాలా పురాతనమైనందున, ఆదాయంలో వచ్చే డిపోలల్లో అగ్రగామిగా ఉందన్నారు. ఆర్టీసీ డిపో పై ప్రత్యేక దృష్టి వహించి ప్రత్యేక నిధులు మంజూరు చేసి గ్యారేజీలోని ప్రాంగణమును సిమెంట్ కాంక్రీట్‌తో పూర్తి చేయాలన్నారు. యాత్ర ప్రదేశాలైన తిరుపతి, శ్రీశైలం లాంటి ప్రాంతాలకు బస్సులు ఏర్పాటు చేసి డిపో అభివృద్ధికి సహకరించాలని లిఖిత పూర్వకంగా కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.





# ఉలవపాడు, కరేడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది

## మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 10)**
మండలంలోని ఉలవపాడు 3, కరేడు 1 రైతు సేవ కేంద్రం పరిధిలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం, భీమవరం గ్రామంలో యూరియా వాడకంలో నియంత్రణ, అధికంగా వాడటం వలన వచ్చు నష్టాలు గురించి మండల వ్యవసాయ అధికారి డి. విజయకుమార్ ఆధ్వర్యంలో రైతులతో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ యూరియా అధిక వినియోగం వలన మొక్కలు పొడవుగా పెరిగి బలహీనమవుతాయి ఆకులు ఎక్కువగా పెరిగి గింజలు తగ్గిపోతాయి పురుగులు వ్యాధుల దాడి ఎక్కువ అవుతుంది ఖర్చులు పెరిగి రైతుకు లాభం తగ్గుతుంది అని తెలిపారు. యూరియా వినియోగం తగ్గించుటకు పంట పొలాల్లో పశువుల ఎరువు కంపోస్టు కోళ్ళ ఎరువు లేదా జనము, జిలుగ వంటి పచ్చి రొట్టె ఎరువులను వాడి నత్రజని అవసరము 20 టీ 25 % తగ్గించవచ్చు అని రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీఏఏ, వీహెచ్ఏ, సిబ్బంది రమేష్, అరుణా, సురేష్, వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడికి 3 ఏళ్ళ జైలు శిక్ష

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)**
మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడికి ఒంగోలు పోక్సో కోర్టు జడ్జి కె శైలజ 3 ఏళ్ళ జైలు శిక్ష, రూ.15 వేలు జరిమానా విధించారు. నిందితుడికి శిక్ష పడడటంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు. కేసు వివరాల్లోకి వెళితే కొమరోలు మండలానికి చెందిన మైనర్ బాలిక తన అమ్మమ్మ ఇంటిలో నివసిస్తోంది. 11.07.2022 న బాధితురాలు ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో అదే మండలానికి చెందిన కానే వెంకటేశ్వర్లు ఇంట్లో ఎవరూ లేని సమయంలో లోపలికి వెళ్లాడు. ఆ సమయంలో ముద్దాయి ఒక చేతితో బాలిక నోరు మూసి, ఆమె పై అసభ్యంగా ప్రవర్తించాడు. బాధితురాలి తల్లి ఆ సమయంలో తన తల్లి ఇంటికి వెళ్ళగా, బాత్‌రూమ్ దగ్గర నుండి ఏదో శబ్దం వినిపించడంతో చూడగా, ముద్దాయి తన కుమార్తె నోరు మూసి అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు గమనించింది. ఆమె కేకలు వేయగానే, ముద్దాయి బాధితురాలిని వదిలేసి అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలు తల్లి కొమరోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ సాంబశివయ్య కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి అతన్ని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. కోర్టులో చార్జ్‌షీట్‌ను దాఖలు చేశారు. అనంతరం పోలీసులు సమయానుసారం సాక్షులను కోర్ట్ నందు హాజరు పరుచగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు, ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రత్యేక పోక్సో మానిటరింగ్ టీం ద్వారా సమర్థవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్షాధారాలతో నిందితుడు పై పలు సెక్షన్ ల క్రింద నేర నిరూపణ కావడంతో బుధవారం ఒంగోలులోని గౌరవ పోక్సో కోర్ట్ జడ్జి కె శైలజ నిందితుడుకి 3 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.15 వేలు జరిమానా విధించారు. పై కేసులో ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన ప్రస్తుత పెద్దారవీడు ఎస్ఐ సాంబశివయ్య, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు, కొమరోలు కానిస్టేబుల్ ఏవీ సుబ్బారెడ్డి, కోర్ట్ లైజన్ ఏఎస్ఐ ఈవీ స్వామి, కానిస్టేబుల్ ఎం యల్లమందలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీవమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఏ తమీ అన్సారియా వైద్యులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగుల రిజిస్ట్రేషన్ రికార్డ్స్ ను, క్యాజువాలిటి రూములను, మెడిసన్ స్టోరేజి విభాగాలను, ల్యాబ్ తదితర విభాగాలను సందర్శించి సంబందిత రిజిస్టర్స్ క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత 15 రోజుల్లో ఎన్ని ఫీవర్ కేసులు నమోదు అయ్యాయన్నారు. నమోదు అయిన ఫీవర్ కేసులలో ఎంతమందికి పరీక్షలు నిర్వహించారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 9వ తేదీన 10 ఫీవర్ కేసులు రాగా అందులో 8 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని వైద్యులు, జిల్లా కలెక్టర్ కు వివరించారు. ప్రతి ఫీవర్ కేసును క్షుణ్ణంగా పరీక్షించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్, వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ, అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. పేద ప్రజల ఆరోగ్యం చాలా కీలకమని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, నిర్లక్ష్యం వహించరాదనీ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వైద్యులకు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు చేపడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. ఈ ఏదైనా గ్రామం నుండి ఎక్కువ మంది ఫీవర్ తో బాధపడుతూ పిహెచ్సికి వచ్చినట్లయితే ఆ గ్రామాన్ని వైద్యులు సందర్శించి, పరిశీలించాల్సిన అవసరం వుందని జిల్లా కలెక్టర్, వైద్యులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డిపిఓ వెంకటేశ్వరరావు, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుస్మిత, వెంకటేశ్వరరెడ్డి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.









# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ







(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 10)

పొదిలి మండలం ఉప్పలపాడు గ్రామ పంచాయతీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపిడిఓ శోభన్‌బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాక్ రూము, వ్యాక్సిన్ రూమ్, గర్భిణీ స్త్రీల డెలివరీ రూమ్, పేషంట్ల రూమ్ కూడా పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అక్కడ ఉన్న వసతులు గురించి డాక్టర్‌ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం లోపల పేషెంట్లుగా ఉన్న వారిని కూడా కలిసి మాట్లాడడం జరిగింది. వారు కూడా తమకు ఇక్కడ వైద్యం సకాలంలో డాక్టర్, స్టాఫ్ల అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, సిబ్బంది ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న వైద్య సేవలను తెలిపారు.



# విలేజ్ క్లీనిక్‌లను సందర్శించిన ఎస్ఈ వరలక్ష్మి

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 10)

స్థానిక ప్రాథమిక వైద్యశాలను, సింగరభట్ల పాలెం చోట పాలెం గ్రామాలలో విలేజ్ క్లినిక్ ను బుధవారం ఇరిగేషన్ స్పెషల్ ఆఫీసర్ ఎస్ ఈ జి వరలక్ష్మి సందర్శించారు. ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ మలేరియా వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వి పుల్లారావు ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, వైద్య అధికారులు రవికరణ్, శ్రీకాంత్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల పనుల్లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఇంకుడు గుంతల పనుల్లో పురోగతి చూపడంతో పాటు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, డ్వామా అధికారులను ఆదేశించారు. బుధవారం ముండ్లమూరు మండలం, సింగన్నపాలెం గ్రామ పంచాయితీలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన ఇంకుడు గుంతలను కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆకస్మిక తనిఖీ చేసి సంబంధిత లబ్దిదారులు కందిమళ్ళ రాంబాబుతో మాట్లాడి వివారాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఆరా తీయగా, సంబంధిత పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించనందున వారు పారిశుధ్య విధులు నిర్వర్తించడం లేదని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, జిల్లా కలెక్టర్ స్పందిస్తూ వెంటనే పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవడంతో పాటు పారిశుధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్, సింగన్నపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని తుర్లపాటి వెంకటేశ్వర్లు కు చెందిన వరి పొలాన్ని సందర్శించి రైతుతో మాట్లాడటం జరిగింది. ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నారు, యూరియా సక్రమంగా అందుతున్నదా, ఎకరాకు ఎంత యూరియా వాడుచున్నారు, గ్రామంలోని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వచ్చి వ్యవసాయ సాగుకు సంబంధించిన సూచనలు ఇస్తున్నారా లేదా, ఎకరాకు ఎంత దిగుబడి వస్తున్నది, ఎకరాకు ఎంత ఆదాయం వస్తున్నది, ప్రకృతి వ్యవసాయ విధానం ఎందుకు చేపట్టడం లేదు తదితర వివరాలను జిల్లా కలెక్టర్, రైతును అడిగి తెలుసుకున్నారు. ఎకరాకు 30 వేల వరకు ఖర్చు అవుతున్నదని, ఖర్చులు పోనూ ఎకరాకు సుమారు 10 వేల వరకు ఆదాయం వస్తున్నదని, యూరియా సరఫరాలో ఇబ్బందులు లేవని రైతు, కలెక్టర్ కు వివరించారు. ఈ ప్రాంతంలో ఈ సీజన్లో చాలా మంది రైతులు వరి సాగుకు బదులు మొక్కజొన్న సాగు చేపట్టడం జరిగిందని, వరి సాగు కంటే మొక్కజొన్న సాగులో కొంత మేర ఆదాయం ఎక్కువగా ఉందని రైతులు కలెక్టర్ దృష్టి కి తీసుకు వచ్చారు. సింగన్నపాలెం గ్రామానికి సంబంధించిన పొలాలు దోసకాయలపాడు, పోతలపాడు, సింగన్నపాలెం మూడు గ్రామాల పరిధిలో విస్తరించి వున్నాయని, ఈ ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఏర్పాటు చేస్తే సాగు నీటికి ఇబ్బంది ఉండదని ఈ సందర్భంగా రైతులు జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకువచ్చారు. కలెక్టర్ వెంట జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, దర్శి నియోజకవర్గ ప్రత్యేక అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్సన్, డిపిఓ వెంకటేశ్వరరావు, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com